ఉపాధి పనులు పారదర్శకంగా జరగాలి

ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని

ప్రజాశక్తి - వీరవాసరం

ఉపాధి హామీ పనులన్నీ పారదర్శకంగా జరగాలని ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఉపాధి హామీ పనులపై ఆ శాఖ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ఎంపిపి మాట్లాడుతూ ఉపాధి పనులతోనే ప్రస్తుతం అనేక అభివృద్ధి పనులు ముడిపడి ఉన్నాయన్నారు. గుర్తించిన ప్రతి పనీ పూర్తి చేసి కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలన్నారు. తూతూమంత్రంగా పనులు పూర్తి చేస్తే సహించేదిలేదన్నారు. ఈ సమీక్షలో టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, ఎంపిటిసి కొల్లేపర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాగుకు సాయం ఎప్పుడో..!

ప్రారంభమైన ఖరీఫ్ సాగు - కొత్త ప్రభుత్వ రూ.20 వేలు ఆర్థిక సాయం హామీ అమలుపై చర్చ

రెండు జిల్లాల్లో 2.50 లక్షల మందికిపైగా రైతులు ఎదురుచూపు - పిఎం కిసాన్ తొలివిడత ఆర్థిక సాయం విడుదల

రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో స్పష్టత కరువు - ఆర్థిక సాయంపై కౌలురైతులంతా గంపెడాశలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగు ప్రారంభమైంది. రైతులు నారుమడులు ముమ్మరంగా వేయడం ప్రారంభించారు. దీంతో వ్యవసాయానికి ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయంపై రైతుల్లో చర్చ మొదలైంది. కొత్త ప్రభుత్వం రైతులకు అందించే రూ.20 వేలు ఆర్థిక సాయం ఎప్పుడు అందిస్తుందోనని జిల్లా రైతాంగం ఎదురుచూస్తోంది. గత ప్రభుత్వం ప్రతియేటా కేంద్రం ఇచ్చే రూ.ఆరు వేలతో కలిపి రైతుభరోసా సాయం కింద రూ.13,500 రైతుకు అందించేది. రైతుభరోసా సాయం అందుకుంటున్న రైతులు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 2.50 లక్షల మందికిపైగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడతలుగా రూ.ఆరు వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ ఆరంభంలో భాగంగా మే చివరి వారంలో మొదటివిడతగా రూ.5,500, జనవరిలో రెండో విడతగా రూ. రెండువేలు రైతుభరోసా సొమ్ము జమ చేసేది. కేంద్రంలో మోడీ సర్కార్‌నే మళ్లీ అధికారంలోకి రావడంతో మంగళవారం పిఎం కిసాన్ కింద రైతులకు అందించే మొదటి విడత సొమ్మును కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో కొత్తగా టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి ప్రభుత్వం రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చింది. కేంద్రం ఇచ్చే రూ.ఆరు వేలతో కలిపి రూ.20 వేలు ఇస్తుందా.. లేక రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు అందిస్తుందా ఇంకా తేలాల్సి ఉంది. కేంద్రం రైతులకు పెట్టుబడి సాయం విడుదల చేయడంతో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎప్పుడు అందిస్తుందోననే చర్చ రైతుల్లో కొనసాగుతోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు విత్తనాలతోపాటు ఎరువులు, ఇతర ఖర్చుల కోసం పెట్టుబడి అవసరం ఉంటుంది. అందుకే గత ప్రభుత్వం కూడా ఖరీఫ్ ఆరంభంలో మొదటి విడత రైతుభరోసా సొమ్ము విడుదల చేసేది. కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో అనేక అనుమానాలు సైతం రైతుల్లో నెలకొన్నాయి. గత ప్రభుత్వం అందించిన రైతుభరోసా అర్హుల జాబితా ప్రకారం ఆర్థిక సాయం అందిస్తుందా.. లేక మళ్లీ అర్హుల జాబితా తయారీ కోసం ఆదేశాలు ఇస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులకు పెట్టుబడి కోసం అందించే ఆర్థిక సాయం అందకుండా పోయే పరిస్థితి ఏర్పడనుంది. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అంతకు ముందు రాష్ట్ర మంత్రి మండలి సమావేశం కానుంది. ఈ సమావేశంలో రైతులకు అందించే ఆర్థిక సాయంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. రైతులకు అందించే ఆర్థికసాయంలో ఆలస్యం జరిగితే మాత్రం కొత్త ప్రభుత్వంపై అన్నదాత ఆగ్రహం వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడనుంది.

ఆర్థిక సాయంపై కౌలురైతుల్లో గంపెడాశలు

ప్రభుత్వం రైతులకు అందించే ఆర్థిక సాయంపై జిల్లాలోని కౌలురైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. జిల్లా వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా వీరే చేస్తున్నారు. అయితే సాగు చేస్తున్న కౌలురైతులకు కాకుండా ప్రభుత్వం పెట్టుబడి సాయం సొమ్ము వ్యవసాయం చేయని భూయజమానుల ఖాతాల్లో వేస్తోంది. దీంతో సాగు చేసే కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత వైసిపి ప్రభుత్వం అందించిన రైతుభరోసా సాయం సైతం కౌలురైతులకు పెద్దగా అందని పరిస్థితి ఉంది. టిడిపి కూటమి ఎన్నికల్లో కౌలురైతులకు పెట్టుబడి ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. దీంతో ప్రభుత్వం అందించే ఆర్థికసాయం సైతం తమకు అందుతుందనే ఆశతో కౌలురైతులు ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం కౌలురైతులకు ఆర్థిక సాయం అందించేందుకు ఏవిధంగా ముందుకు సాగుతుందో వేచిచూడాలి.

కన్నీరు పెట్టిస్తున్న ఉల్లి..!

ధర ఆకాశాన్నంటడంతో జనం లబోదిబో

ఆటోపై ఉల్లిపాయలు అమ్ముతున్న వర్తకులు

ప్రజాశక్తి - ఆచంట

నిత్య జీవితంలో ఉల్లి లేని వంట ఉండదు. ప్రస్తుతం ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. బహిరంగ మార్కెట్లో ధరలు ఒక్కసారిగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. పది రోజుల క్రితం బహిరంగ మార్కెట్లో కిలో ఉల్లి ధర రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.50కు చేరింది. నాణ్యమైన పాత ఉల్లిపాయలు కిలో రూ.60 పలుకుతున్నాయి. పది రోజుల వ్యవధిలోనే ఉల్లి ధర కిలో రూ.25 నుంచి రూ.50కి పెరిగిందని జనం లబోదిబోమంటున్నారు. పంటలకు నష్టం వాటిల్లి దిగుబడులు లేకపోవడం వల్లే ఉల్లి ధరలు కొండెక్కుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మహారాష్ట్ర, కర్నాటకతోపాటు మన రాష్ట్రంలోని కర్నూలు నుంచి జిల్లాకు ఉల్లిపాయలు వస్తుంటాయి. మహారాష్ట్ర, కర్నాటకల్లో వర్షాలకు పంటలు దెబ్బతినడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లోకి గత వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి, గత పంటల్లో నిల్వ చేసిన సరుకు మాత్రమే రావడంతో అధిక లాభాల కోసం హోల్‌సేల్ వ్యాపారులు సరుకును బ్లాక్ చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. దీంతో ధరలు పెరిగి జనం ఆవేదన చెందుతున్నారు. వారానికి రెండు కేజీల ఉల్లిపాయలు వాడే పేద, మధ్యతరగతి ప్రజలు ధరలు పెరగడంతో వాడకాన్ని తగ్గించుకుంటున్నారు. మరోవైపు నిత్యావసరాల ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్యులు అల్లాడుతుంటే ఉల్లి ధర గోరుచుట్టుపై రోకటిపోటులా మారి కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. తక్షణమే ప్రభుత్వం స్పందించి మార్కెట్లో ఉల్లి ధరలను తగ్గించేందుకు కృషి చేయాలని జనం కోరుతున్నారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

కూలీలతో మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆంజనేయులు, మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరం మండలం తుందుర్రు, బేతపూడి గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు పని చేసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వేతన బకాయిలు చెల్లించకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని ప్రదేశాల్లో గాయాలైనప్పటికీ ఫస్ట్ ఎయిడ్ బాక్సులు కూడా ఉండటం లేదన్నారు. కొలతల ప్రకారం పని చేసినప్పటికీ రెండో పూట ఫొటో మస్టర్ వల్ల గంటలు తరబడి పడిగాపులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, మజ్జిగ అందించడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని, రెండో పూట ఫొటో మస్టర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుంగ సంతోష్, పాలపర్తి చంద్రపాల్, నేతల ఝాన్సీ, దేశాబత్తుల నాగరత్నం, గుబ్బల మంగతాయారు, గుబ్బల పెద్దిరాజు, ఏలూరు లాజరు, బుంగ మరియమ్మ, మోక యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు

ధాన్యం బకాయిలు చెల్లించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - పెనుగొండ

సార్వా సాగుకు సన్నద్ధమవుతున్న దశలో రైతులకు ధాన్యం బకాయిలు తక్షణం చెల్లించాలని సిపిఎం నేతలు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కెవివి.రోహిణిదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతాంగానికి ధాన్యం అమ్మిన డబ్బే ముఖ్యమని అన్నారు. ఆ సొమ్ముతోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకుంటారని తెలిపారు. ప్రతి కౌలు రైతుకూ కౌలు కార్డులు ఇవ్వడం ద్వారా పంట రుణాలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సార్వా నారుమళ్లకు సరిగ్గా నీరు అందనందున రైతులు ఆందోళన చెందుతున్నారని, సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ పాదుషా, నాగిశెట్టి గంగారావు, శీలం యేసు, మాదాసు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజును కోరిన శానిటరీ సిబ్బంది



ఎంఎల్ఎకు విజ్ఞప్తి చేస్తున సిబ్బంది

ఆకివీడు: దశాబ్దాల త రబడి తాము తాత్కాలిక సిబ్బందిగానే పాఠశాలలో పనిచేస్తున్నామని, తమకు తమ ఉద్యోగాలను పూర్తిస్థాయి ఉద్యోగాలుగా మార్పు చేయాలని స్థానిక జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్‌లో పనిచేస్తున్న శానిటరీ సిబ్బంది ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజుకు విజ్ఞప్తి చేశారు. తమకు జీతాలు పెంచి పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చి జీవిత భద్రత కల్పించాలని వారు ఎంఎల్ఎని కోరారు.

పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తా

మంత్రి నిమ్మల రామానాయుడు



మంత్రి నిమ్మలను సత్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - పాలకొల్లు

నియోజకవర్గంలో పెండింగులో ఉన్న 20 శాతం అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తానని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం సాయంత్రం పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. టిడ్కో ఇళ్లు, తాగునీరు, రహదారులు, మురుగు డ్రెయిన్లు, వీధిదీపాలు తదితర పనులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తయ్యి ఆగిన అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని రామానాయుడు చెప్పారు. టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పట్టణ ప్రజలకు రక్షిత తాగునీరు అందించేందుకు రూ.250 కోట్లతో విజ్జేశ్వరం నుంచి గోదావరి జలాల పైపులైన్ పథకం త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. అన్నదాతలకు పుంత రహదారుల నిర్మాణం చేపడతామన్నారు. పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.12.60 కోట్లతో తలపెట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. జగన్ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

ఉండిని ప్రగతి పథంలో నడిపిస్తా

ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు

ఉండి ఇరిగేషన్ ఫండ్ పేరిట ఖాతా

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తానని ఎంఎల్ఎ కనుమూరు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. పెదఅమిరంలోని కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నియోజకవర్గానికి రూ.ఐదు కోట్లే కేటాయించిందన్నారు. తాను ఇప్పుడు సాధారణ ఎంఎల్ఎనని, అదనపు బాధ్యతలు లేవని, పూర్తిస్థాయిలో అభివృద్ధిపై దృష్టి సారిస్తానని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం అవసరమన్నారు. ఉండి నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ సహకారంతో సిఎం చంద్రబాబు అండతో ఈ ప్రయత్నానికి నాంది పలుకుతున్నట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఉండి ఇరిగేషన్ ఫండ్ పేరిట కలెక్టర్‌తో అక్కౌంట్ ఓపెన్ చేయించి, రూ.50 లక్షలు జమ చేసి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో దాతలు ముందుకొస్తే గ్రామాలను అభివృద్ధి చేయవచ్చునన్నారు. ప్రతి ఆక్వా రైతూ ఎకరానికి రూ.వెయ్యి జమ చేసి పంట కాలువల్లో పూడికతీత పనులకు సహకరించాలన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలు, రైతులంతా ముందుకొచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు.

దాహం కేకలతో ప్రజలు విలవిల

కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా జరగక తీవ్ర ఇక్కట్లు

కుళాయి వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - మొగల్తూరు

తాగునీటి కోసం మహిళలు ఆందోళన చేసే పరిస్థితి నెలకొంది. మొగల్తూరు పంచాయతీ లోని శివారు ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక సమగ్ర రక్షిత మంచినీటి పథకం నుంచి ప్రజలకు కుళాయిల ద్వారా శుద్ధి జలాల సరఫరా చేస్తున్నా నిర్వహణ లోపంతో శివారు వరకు నీరు చేరడం లేదు. స్థానిక వడయారు పేటలోని కుళాయిలకు గత కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధి కారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లగా సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామన్నారు.

మహిళా వాలంటీర్లకు న్యాయం చేస్తా..

ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు

ఆకివీడు: ఎంఎల్ఎకు వినతినందిస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి - ఆకివీడు

మహిళలకు మాత్రం తాను న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని ఉద్యోగాలు రాజీనామా చేసిన వాలంటీర్లకు ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు హామీ ఇచ్చారు. యువకులు గురించి మొత్తం తాను సిఫార్సు చేసేది లేదన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేసిన వాలంటీర్లు మంగళవారం హై స్కూల్‌కి వచ్చిన ఎంఎల్ఎను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సమయంలో తమని ఉద్యోగాల కోసం సిఫార్సు చేసిన వారు ఒత్తిడి చేసిన కారణంగా తాము రాజీనామాలు చేశామని, తమకు అదే జీవనాధారం అని, తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని వారు ఎంఎల్ఎని కోరారు. ఆ మేరకు ఆర్ఆర్ఆర్ స్పందించారు.

ఉండి: తమను వైసిపికి చెందిన నాయకులు బలవంతంగా తమ వాలంటీర్ వృత్తికి రాజీనామా చేయించారని తమను ఆదుకోవాలని ఉండికి చెందిన వాలంటీర్లు ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజుకు వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో వాలంటీర్ వృత్తిని ఎంతో బాధ్యతగా నిర్వర్తించిన తమను వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు బలవంతంగా రాజీనామా చేయించారన్నారు. రూ.5 వేలు ఇచ్చి తమను వైసిపి నాయకులు బలి పశువులు చేశారని వాపోయారు. వాలంటీర్లలో ఎక్కువ శాతం మహిళలే ఉన్నారని ఆదుకోవాలని కోరారు.

వరద ప్రభావిత ప్రాంతాలపై దృష్టి పెట్టాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో దృష్టి పెట్టాలని, ముందస్తు రక్షణ చర్యలను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరంలో ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వరద నియంత్రణలో భాగంగా చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు ఇబ్బందిలేదని, రెండో ప్రమాద హెచ్చరికలో 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తే ఏయే ప్రాంతాలు, ఎన్ని కుటుంబాలు ప్రభావితం అవుతాయి, తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అధికారులను ఆరా తీశారు. వరద ప్రభావిత ప్రాంతాలైన బాడవ, వైవిలంక, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, కోడేరులంక తదితర గ్రామాల ప్రజల నుంచి వరదల నియంత్రణకు ఏయే చర్యలు చేపట్టాల్సి ఉంటుందనే సమాచారాన్ని సేకరించాలన్నారు. పెనుగొండ, మొగల్తూరు, ఆచంట, నరసాపురం, యలమంచిలి మండలాల్లోని కొన్ని గ్రామాలు వరద ప్రభావం ఉంటుందని, భద్రాచలం నుంచి విడుదలయ్యే నీటిని అంచనాగా తీసుకుని ముందుగా ఏ మండలాల్లోని ఏయే గ్రామాలలో నీరు చేరవచ్చో ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వరద నియంత్రణకు వినియోగించే సామాగ్రి నిల్వలను అడిగి తెలుసుకున్నారు. బలహీనంగా ఉన్న ఏటిగట్లను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అవుట్ ఫాల్ స్లూయిస్ మరమ్మతులు, ఏటిగట్ల పటిష్టతకు అవసరమైన నిధులు మంజూరుకు ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలు, భద్రాచలం నుంచి గోదావరికి నీరు చేరుకునే మార్గాలు, చివరగా సముద్రంలో కలిసే ప్రాంతం తదితర వివరాలను మ్యాప్‌లను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, డ్రెయినేజీ ఇఇ ఎంవివి.కిషోర్, హెడ్ వాటర్ వర్క్స్ నరసాపురం ఎఇ కెవి.సుబ్బారావు, సిద్ధాంతం ఎఇ జీడి పవన్ కుమార్, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ చందన దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారులకు అభినందనలు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం ఆర్‌డిఒకు మెమొంటో అందజేస్తున్న కలెక్టర్

భీమవరం టౌన్: ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఏ విధమైన లోటుపాట్లతో తావు లేని విధంగా నిర్వహించినందుకు రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ పేరుపేరునా అభినందించారు. ఎన్నికలు ముగియడంతో ఇక నుంచి పరిపాలనపరమైన టాస్కులను చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారి సివి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, భీమవరం ఆర్‌డిఒ, రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమీషనరు, రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, కెఆర్‌సి డిప్యూటీ కలెక్టరు, పాలకొల్లు రిటర్నింగు అధికారి బి.శివనారాయణ రెడ్డి, ఎపి టూరిజం జెడి, ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు తరపున ఆచంట తహసిల్దార్ ఐపిశెట్టి, నరసాపురం ఆర్‌డిఒ, రిటర్నింగ్ అధికారి యం.అచ్యుత అంబరీష్ తరపున నర్సాపురం తహశీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.పాపారావు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసిరావు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

మహిళా సాధికారత ఎంతో అవసరం

లయన్స్ గవర్నర్ మాణిక్యాలరావు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న లయన్స్ సభ్యులు

ప్రజాశక్తి - ఉండి

సమాజంలో ప్రతీ మహిళ స్వయం ప్రతిపత్తి సాధించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం ఉండి లయిన్స్ క్లబ్ అధ్యక్షులు వేగేశ్న అనంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ స్వీయ నిర్ణయం తీసుకునే స్థాయికి మహిళలు ఎదగాలన్నారు. ఏరియా రిప్రజెంటేటివ్ మాదిరెడ్డి కృష్ణకుమారి మాట్లాడుతూ స్త్రీ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు అనంత లక్ష్మి, రూత్ కళలు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లయన్స్ క్లబ్ గవర్నర్ మాణిక్యాలరావు మహి ళలకు చీరలు పంపిణీ చేసి తన దాతృత్వం చాటుకున్నారని కొనియాడారు. రు ద్రరాజు నరసరాజు, గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని క్లబ్‌లకు చీరలు ఇచ్చి ప్రోత్సాహం ఇచ్చినందుకు గవర్నర్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గాదిరాజు వెంకటేశ్వరరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, బొండాడ కేశవరావు, కలిదిండి సీతారామరాజు, మహిళలు పాల్గొన్నారు.

యాప్‌లో పార్ట్ టైమ్ జాబ్ పేరుతో మోసం

ప్రజాశక్తి - నరసాపురం

పార్టుటైం ఉద్యోగం పేరుతో నగదు కాజేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. ఆయన తెలిపిన కథనం మేరకు స్థానిక కోటిపల్లివారి వీధికి చెందిన నరేశ్ కుమార్ ఓ యాప్‌లో పార్టుటైం ఉద్యోగ ప్రకటన చూసి నిర్వాహకులను సంప్రదించారు. యాప్‌లో వచ్చే ప్రచారాలను వీక్షిస్తే నగదు ఇస్తామంటూ దుండగులు అతడ్ని నమ్మించారు. ఆపై నరేశ్ కుమార్ ఖాతాలో రూ.10 వేలు జమ చేశారు. ఆ తర్వాత నగదు రాకపోవడంతో అతడు నిర్వాహకులను ప్రశ్నించారు. తమకు కొంత నగదు చెల్లిస్తే బకాయి మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. దీన్ని నిజమని భావించిన అతడు.. నిర్వాహకుల ఖాతాల్లో పలు విడతలుగా రూ.6.86 లక్షలు జమ చేశారు. ఆఖరుకు రూ.11 లక్షలు ఇస్తే ఏక మొత్తంలో బకాయి చెల్లిస్తామని వారు చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించిన నరేష్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ తెలిపారు.

మాకు న్యాయం చేయండి

మంత్రి నిమ్మలను కలిసిన అంగన్వాడీ సూపర్ వైజర్‌లు

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును అంగన్వాడీ సూపర్ వైజర్‌లు, గ్రామ, పట్టణ సచివాలయంల వాలంటీర్లు మంగళవారం కలిసి వారి సమస్యలను వివరించారు. వైసిపి ప్రభుత్వం ఒత్తిడి చేయడంతో రాష్ట్రంలో 164 మంది అంగన్‌వాడీ సూపర్ వైజర్‌లు రాజీనామా చేసారని వీరికి ఇప్పుడు అన్యాయం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అంగన్వాడీ సూపర్ వైజర్‌లకు, వాలంటీర్లుకు రాజీనామా చేయవద్దని చెప్పానని, అయినా వినకుండా రాజీనామా చేసారని చెప్పారు. వారి సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

కార్మిక సంక్షేమ శాఖా మంత్రి సుభాష్‌కు అభినందనలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖా మంత్రిగా వాసంశెట్టి సుభాష్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించడం పట్ల పలువురు స్థానిక టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ తమకు ఇచ్చిన శాఖకు పూర్తిగా న్యాయం చేయగల సమర్థులని టిడిపి గ్రామ నాయకులు వీరవల్లి సత్యనారాయణ, మల్లిపూడి టిడిపి నేత సానబోయిన గోపాలకృష్ణ, మాముడూరు దేశం నాయకులు, గూడూరి మురళీ మోహన్ అన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎంఎల్‌ఎలు


కేంద్ర మంత్రితో జిల్లా ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - నరసాపురం

కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌ను పశ్చిమ గోదావరి జిల్లా ఎంఎల్‌ఎలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు, సాకా సహాయ మంత్రి, నరసాపురం ఎంపీ శ్రీనివాస వర్మతో మర్యాద పూర్వకంగా కలిశారు. నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్, ఆచంట పితాని సత్యనారాయణ, తణుకు అరిమిల్లి రాధకృష్ణ, తాడేపల్లిగూడెం బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ధర్మరాజు ఉన్నారు.

23న వల్లూరులో ఉచిత వైద్యశిబిరం

ఆచంట: పాలకొల్లు టౌన్ హాస్పిటల్, మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వల్లూరు సర్పంచి నేలపూడి బేబీ రామ్మోహన్ రావు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపుకు ఎండి జనరల్ డాక్టర్ కార్తీక్ మురుగుతి, యూరాలజిస్ట్ డాక్టర్ విజయ దుర్గ ప్రసాద్, ఎండి డాక్టర్ శ్రీలక్ష్మీ ప్రసన్న బయ్యా, ఎంఎస్ ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీహర్ష నారినలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కావున ఆచంట మండల ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని, విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

భీమవరం టౌన్: స్థానిక 10వ వార్డ్ బందరు పుంత అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రీస్కూల్ పిల్లలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు, సచివాలయం సిబ్బందితో 'అంగన్వాడీ పిలుస్తుంది' ర్యాలీ కార్యక్రమం కూడా నిర్వహించి 3 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మేరీ గ్రేస్, సహాయకురాలు సుజాత పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలోని రాజీవ్ కాలనీలో కోడ్ నెంబర్-06 అంగన్వాడీ కేంద్రంలో గ్రామంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు కలిపి అంగన్వాడీ పిలుస్తుంది పేరిట సంబరాల కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో మూడేళ్ళు నిండిన చిన్నారులకు ఆటలు, రైమ్స్, పాటలు, విద్యా కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతీ కుటుంబం తమ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు పి.వరలక్ష్మి, టీచర్లు పివిఎస్ లక్ష్మి, మంగయమ్మ, అరుణ, శాంతి పాల్గొన్నారు.

రైతులు విత్తనశుద్ధి చేయాలి

వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం

మొగల్తూరు: రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం మంగళవారం సూచించారు. పోడి 1 కేజీ విత్తనాలకు 3 గ్రాముల కార్బోడిజంను, తడి విత్తనాలకు 4 గ్రాముల కార్బోడిజంను కలిపి విత్తన శుద్ధి చేయాలన్నారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి 980 ఎకరాల్లో సార్వా సాగు చేపట్టనున్నారు. రైతులు ఎంటియు స్వర్ణ 7029, 1061, ఇంద్ర 1064 ఆమర 1262, మార్టేరు మసూరి ఎంటియు 1318 శీతాకాలం సన్నాలు వినియోగించాలన్నారు. లోతట్టు పంటచేలకు 1100 బాడవ మసూరి, ఎంటియు 1140 బీమా, ఎంటియు 1064 అమర ఎంటియు 1172, ఎంటియు 1318 వంటివి అనుకూలంగా ఉంటాయన్నారు. సౌదు భూములకు ఎంటియు 1200 ఎంసియు 1039 వంటి విత్తనాలు అనుకూలంగా ఉంటాయన్నారు. రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వీరవనిత ఝాన్సీలక్ష్మీబాయి

ప్రధానోపాధ్యాయులు రామరాజు

మొగల్తూరు: శత్రు సైనికులను తరిమికొట్టిన వీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ రాజు అన్నారు. చల్లపల్లిలోని బండి ముత్యాలమ్మ చెట్టు ఉన్నత పాఠశాలలో ఆరోగ్య వర్షిని వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధురాలు, బ్రిటిష్ సైనికుల పాలిట సింహ స్వప్నం ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల సంస్థ కార్యదర్శి నాగిడి రాంబాబు, కెఎస్ఎన్.రాజు, వాటాల మాధవ రాజు, అప్పన ఈశ్వరుడు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంటబోదె తవ్వకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలోని కెపిపాలెం సౌత్, నార్త్, మొగల్తూరు పంచాయతీలోని పాలకమ్మ చెరువు, నక్కావారిపాలెం, పడమటిపాలెం తదతర ప్రాంతాల్లో గత రెండు రోజులుగా పంటబోదె తవ్వకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాళ్వా సాగుకు సంబంధించి ప్రతీ ఎకరాకు సాగు నీరందంచినట్లుగానే సార్వా సాగుకు ప్రతీ శివారు భూమికి సాగు నీరందించాలనే ఉద్దేశంతో పంటబోదెల తవ్వకం పనులు చేపట్టామని అధికారులు తెలిపారు.

ఉపాధి హామీ కూలీకి పాముకాటు

పెనుగొండ: ఉపాధి హామీ పనిలో మహిళను విషపూరితమైన నాగు పాము కాటు వేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవ గ్రామంకు చెందిన గుడాల లలిత అనే మహిళ(దేవ చివర పెళ్లికూతురమ్మ చెరువు)లో ఉపాధి హామీ పనిలో ఉండగా విషపూరితమైన నాగుపాము కాటేసిందని, స్థానికులు విషయం తెలిసిన వెంటనే సిద్ధాంతం ప్రాథమిక చికిత్సకు తీసుకువెళ్లారన్నారు. మెరుగైన వైద్యం కోసం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం తణుకు గవర్నమెంట్ ఆసుపత్రికి పంపించారు. విషయం తెలిసిన పెనుగొండ ఎంపిడిఒ శ్రీనివాస్ దొర మహిళను పరామర్శించారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరి

ఉండి: ఐటిఐలో చేరదలచిన విద్యార్థులు కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21, 22 తేదీలలో ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు విద్యార్థులందరూ తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువచ్చి కౌన్సిలింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన గోవిందరావు

భీమవరం టౌన్ : జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) మంగళవారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌ను చూడడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇన్నేళ్ల పడిన శ్రమకు ప్రజా తీర్పు అద్భుతంగా ఇచ్చిందని చినబాబు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

ఆర్‌బికెల్లో పిఎం కిసాన్ నిధుల కార్యక్రమం వీక్షణ

పెనుమంట్ర: భారత ప్రధాని నరేంద్ర మోడీచే పిఎం కిసాన్ 17వ విడత నిధులు విడుదల కార్యక్రమం మండలంలోని దాదాపు అన్ని రైతు భరోసా కేంద్రాల్లోని టివిల్లో రైతులు ఆసక్తిగా తిలకించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి ఎ.జ్యోషిలా, సహాయ సిబ్బంది ఈ కార్యక్రమం కోసం రైతులను ప్రతీ కేంద్రానికి రప్పించారు. లబ్ధిదారుల రైతుల ఖాతాల్లో మూడు విడతల వారీగా రూ.2 వేల చొప్పున సంవత్సరానికి మొత్తం రూ.6 వేలు వారి ఖాతాల్లో వేయడం జరుగుతుందని అధికారిణి జ్యోషిలా వెల్లడించారు. ఈ కార్యక్రంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు, ఆర్‌బికె సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అసైన్డ్ చట్టం ఉల్లంఘనపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ముందు అసైన్డ్ చట్టాన్ని రెవెన్యూ అధికారులు ఉల్లంఘించినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకు ఫిర్యాదు చేశానని పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన మేళం అశ్వపతి తెలిపారు. ఎకరాకు రూ.40 వేల వరకు తీసుకుని అనుభవదారుల పేరుపై మార్చారన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశానని మంగళవారం విలేకరులకు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా..?

విద్యుత్ అధికారుల తీరుపై ప్రజాగ్రహం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

విద్యుత్‌తో ఎంత ప్రమాదమో అందరికీ తెలిసిందే.. ఆ ప్రమాదం ఎంత తీవ్ర స్థాయిలో ఉంటుందో విద్యుత్ శాఖ అధికారులకు బాగా తెలుసు అయినా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండవలసిన ఆ శాఖ అధికారులు ప్రమాదాలు జరిగితే తప్ప పట్టించుకోరని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాసులు ఇస్తేనే పనిచేస్తారు, లేకపోతే పట్టించుకోరు అనే ఆరోపణ కూడా పెద్ద ఎత్తున వినిపిస్తుంది. బడా బాబులు పనులు అయితేనే విద్యుత్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చేస్తారని, ఎందుకంటే వారి నుంచి భారీ ముడుపులు అందుతాయి కాబట్టి వారి పనులకు ఎక్కువ సమయం కేటాయిస్తారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రజా సమస్యలైతే ఎన్నో ఫిర్యాదులు చేస్తే తప్ప స్పందించరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భీమవరం జిల్లా కేంద్రంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు మాత్రం ఆ ఆలోచన లేదని తెలుస్తుంది. కనీసం సమస్యలు కూడా పరిష్కరించడానికి పట్టణ ప్రజలు వాపోతున్నారు.

నేలకు ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం

ఇండస్ట్రియల్ ఏరియాలో డిఇ విద్యుత్ కార్యాలయం ఉన్నప్పటికీ ఆ సమీపంలోనే ఉన్న డిపో వెనక రోడ్డు నుంచి సెయింట్ మేరీస్ హాస్పిటల్ వెనకవైపు ఉన్న నర్సయ్య అగ్రహారంకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే నేలకు ఆనుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉంది. ఈ ట్రాన్స్‌ఫారంకి ఎటువంటి రక్షణ గోడ లేదని, అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవట్లేదని స్థానికులు మండిపడుతున్నారు. డిఇ కార్యాలయంలో పనిచేయటానికి విద్యుత్ అధికారులు నిత్యం ఇదే రోడ్డుపై తమ రాకపోకలను సాగిస్తున్నారు. దీంతో ఆ ట్రాన్స్‌ఫారంను వాళ్ళ రోజు చూస్తున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవట్లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై విద్యార్థులు, స్కూల్‌కి వెళ్లే బస్సులు, ప్రజా రవాణాకు సంబంధించిన ఆర్‌టిసి బస్సులు ఎన్నో నిత్యం తిరుగుతూనే ఉన్నా కనీసం ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే విద్యుత్ అధికారులు నానా హడావిడి చేసి రెండో రోజున మర్చిపోతారని, దీంతో విద్యుత్ ప్రమాదాలు నిత్య కుఖ్యాలుగా మారుతున్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వేలకు వేలు ప్రజాధనాన్ని జీతాలుగా తీసుకుంటున్న విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవట్లేదని విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు నేలకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తైన దిమ్మపై ఏర్పాటు చేసి, చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్


భీమవరం టౌన్:విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న శ్రీవిజ్ఞాన్ వేదిక నాయకులు

విద్యా వైజ్ఞానిక కళా, క్రీడా సామాజిక సేవా దాతృత్వాలకు పాత్రికేయ దిగ్గజం రామోజీరావు స్ఫూర్తి అని లూథరన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మణి రాజ్ అన్నారు. మంగళవారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో లూథరన్ హైస్కూల్‌లో కీర్తిశేషులు రామోజీరావు సంతాప సభ, బాలలను బడిలో చేర్పించాలని సదస్సు, విద్యార్థులకు బుక్స్‌ను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు మణి రాజ్ మాట్లాడుతూ పాత్రికేయ రంగానికి దిశా నిర్దేశాలతో రామోజీరావు అన్ని తరగతుల వారికి స్ఫూర్తినిచ్చారని, అందరికీ చేయూతనిచ్చారని, గ్రూప్ -1, ఇతర విద్య ఉపాధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చారని అన్నారు. ఆయన పేరిట బడిలో కొత్తగా చేరిన బాలలకు అన్ని పాఠశాలలో విద్యా సామాగ్రి అందివ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ అసిస్టెంట్ శ్యామల రాజు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళ్ల : విద్యార్థులు శ్రద్ధ శక్తులతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం కోపల్లె హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బాగ్స్, యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు రవీంద్ర, జి.కనకరాజు, సర్పంచి బూడి నాగమణి, ఉప సర్పంచి బూడి వెంకట పత్రాలు, హెచ్‌ఎం నిర్మలా దేవి, మాజీ ఎంపిటిసి దంతులూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఆచంట: ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి అన్నారు. మంగళవారం కొడమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యా సామాగ్రిని ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి చిలుకూరి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, టిడిపి నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసరావు, రమణ, వెంకటేశ్వరరావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉండి: విద్యార్థులందరూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్స్ కిట్‌లను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉండి నియోజకవర్గ ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఉండి మండలం చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బి.జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కనుమూరి రఘు రామకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొండవీటి సాంబశివరావు, చెరుకువాడ ఎంపిటిసి క్రిస్టోఫర్, కలిసిపూడి ఎంపిటిసి దంగేటి రామలింగేశ్వర రావు, టిడిపి నాయకులు ఇర్రింకి బుజ్జి పాల్గొన్నారు.

ఆకివీడు : ఉన్నత ప్రమాణాలు పాటించే పాఠశాలలను ప్రభుత్వం గుర్తించి తగిన సహకారం అందించాలని ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు అన్నారు. ఉచిత విద్య దిశగా రాష్ట్రం ముందుకెళ్లాలని, ఆ మేరకు ఉన్నత ప్రమాణాలు పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, విద్యాపరికరాలు అందించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు వేగేసిన వెంకటరాజు, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, టిడిపి మండల అధ్యక్షులు మొటుపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుమంట్ర: విద్యారంగంలో ప్రభుత్వం అందించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని మార్టేరు(నెగ్గిపూడి) ఎస్‌విజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.చిన సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో స్టూడెంట్స్‌కు కిట్స్ పంపిణీ కార్యక్రమంకి ఆయన అధ్యక్షత వహించారు. ఈ స్టూడెంట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ భాగస్వామ్య పక్ష నేతలు, ఇతర ప్రముఖులు, పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నటువంటి వసతుల గురించి, ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో సాధించిన ఫలితాల్లో విద్యార్థుల ప్రగతి, తదితర విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్ల పంపిణీ గురించి సమాచారం ఇవ్వలేదని వివాదం

మార్టేరు ఎస్‌విజి జడ్‌పి ఉన్నత పాఠశాలలో కిట్ల పంపిణీ కార్యక్రమంలో అందరు ప్రజాప్రతినిధులకు, వివిధ పార్టీల స్థానిక నాయకులకు, విలేకరులకు సమాచారం లేదని పలువురు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై వారు పాఠశాల ఉపాధ్యాయులను నిలదీసి, వచ్చిన సమాధానం నచ్చక కార్యక్రమంలో పాల్గొనకుండా అక్కడ నుంచి నిరసన తెలుపుతూ వెళ్లిపోయారని సమాచారం.

పేదవాడి ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్

తాడేపల్లిగూడెం: పేదవాడి ఆకలి తీర్చడానికే టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని టిడిపి ఇన్‌ఛార్జి వలవల బాబ్జి అన్నారు. మంగళవారం తాలూకా ఆఫీస్ సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్‌లో 86వ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ అన్న క్యాంటీన్ మూసివేసి పేదవాడి కడుపు కొట్టిందన్నారు. మరలా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరిగి అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం హర్షదాయకం అన్నారు. ఈ క్యాంటీన్లు పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు ప్రతి మంగళవారం దాతలు సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. ఈ క్యాంటీన్ వద్ద పేదవాడికి ఆకలి తీర్చడానికి రూ.ఐదుకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, కిలపర్తి వెంకటరావు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయ్

మోడీ హయాంలో ప్రజానీకం ఇబ్బంది

సిపిఎం జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్ రాయ్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తు ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్ రాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరం పట్టణంలో సుందరయ్య భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో రాజకీయ విజ్ఞాన తరగతులు మంగళవారం నిర్వహించారు. సిపిఎం టౌన్ కార్యదర్శి బి.వాసు దేవ రావు తాజా రాజకీయ పరిస్థితులు, నూతన ఆర్థిక విధానాలు బోధించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కె.రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ ఉల్లిపాయలు, ఊరగాయల ధరలు, పచ్చిమిర్చి ధరలు రూ.100 పెరిగి ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తు ధరలు తగ్గిస్తామని చెప్పి ప్రజలు మోసం చేసిందని దుయ్యబెట్టారు. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారని, ఎన్‌డియే మద్దతుతో కేంద్రంలో బిజెపి అధికారం నిలబెట్టుకుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా పెరిగిన నిత్యవసర వస్తు ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని, లేకుంటే ప్రజలు ఆందోళన చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ క్లాసులకు సిపిఎం జిల్లా నాయకులు గొర్ల రామకృష్ణ ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.

KVB Karur Vysya Bank
Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం. 22-15-21, M.R.O. ఆఫీస్ ఎదురుగా, భీమవరం-1 ఫోన్: 233652

బంగారు ఆభరణములు బహిరంగ వేలము ప్రకటన

ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకువారు బహిరంగ వేలం ద్వారా వేలం వేయ నిర్ణయించినారు. కావున తెలియజేయడమైనది.

వేలం జరుగు తేది : 28-06-2024, సాయంత్రం 4:00 గం.కు

వ నెం.	అకౌంట్ నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం బరువు గ్రా॥లలో
1.	1431902000000404 1431952000032113 1431952000034620 1431952000035502 1431952000035518	**చెన్ను చంద్రశేఖర్** డోర్ నెం. 2-40, గూట్లపాడు, లోసరి గూట్లపాడు, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా., ఆంధ్రప్రదేశ్ - 534 239	142.10 77.20 82.80 304.30 185.20

ముఖ్య నియమ నిబంధనలు : 1. పైన తెలిపిన ఋణ గ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులకు (అవి అందినను లేక ఏ కారణం చైతనైనను తిరిగివచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినదిగా. 2. ఒక వేళ ఋణ గ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3. వేలం నందు పాల్గొనదలచినవారు రూ. 10,000/- ధరావత్తు ది. 28-06-2024 మధ్యాహ్నం గం.2:00 గంటల లోగా బ్యాంకు నందు జమచేసి రిజిష్టర్ చేసికొనవలయును. ధరావత్తు చెల్లించిన వక్తిని మాత్రమే ఆక్షను హాలులోకి అనుమతించబడును. 4. విజయవంతమైన ఆపాటదారుడు వేలం తేది సాయంత్రం 4:00 గం.లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5. నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6. ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలమును పాక్షికంగా గాని, పూర్తిగా గాని రద్దుచేయు అధికారం బ్యాంకుకు కలదు. 7. పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా రుజువులను ప్రాధమికంగా దాఖలు చేయుట తప్పనిసరి. 8. ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు.

భీమవరం తేది: 18-06-2024 సం/- బ్రాంచ్ మేనేజర్

రైతుల సమస్యలను పరిష్కరించాలి

పాలకొల్లు: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పూడికతీత, కాలువలు బాగు చేయకపోవడం వల్ల వస్తున్న సమస్యల గురించి ఎపి రైతు కార్యాచరణ సమితి రాష్ట్ర సభ్యులు జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును మంగళవారం పాలకొల్లులోని ఆయన కార్యాలయం వద్ద కలిసి సమస్యలను వివరించారు. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటామని, వచ్చే సీజన్‌కి ఎటువంటి సమస్య లేకుండా పూర్తిగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని సంఘ సభ్యులకు మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి కింజరపు వ్యాఖ్యలు బాధాకరం

రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఖండన

పెనుమంట్ర: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు సోమవారం శ్రీకాకుళం జిల్లాలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో ఉద్యోగులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని, ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగుల చైతన్యం వల్ల, గత ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎదురైన ఇబ్బందుల వల్ల, రాష్ట్రంలో ఉన్న ఉద్యోగస్తులందరూ నూతన కూటమి అధికారంలోకి రావాలని కోరుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం అధికారంలో వచ్చి పది రోజులు కూడా అవ్వకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఈ రకంగా మాట్లాడడం ఉద్యోగులను కించపరిచినట్లుగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కింజరపు తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరుపున భూపతిరాజు రవీంద్ర రాజు, ఎం.అప్పలనాయుడు పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

రామరాజుని కలిసిన ఇరిగేషన్ ఉద్యోగులు

నరసాపురం: పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇప్పించాలని ఇరిగేషన్ శాఖకు చెందిన ఉద్యోగులు మాజీ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, నరసాపురం టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజును కోరారు. మంగళవారం రామరాజు స్వగృహంలో ఇరిగేషన్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్యలను సంబంధిత శాఖ మంత్రికి, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE HAYATNAGAR, RANGA REDDY DIST. AT :: HAYATHNAGAR

O.S .No. 781 OF 2021

BETWEEN:
Pfizer Products (I) Pvt. Ltd.
The Capital,1802/1901. Plot No.C-70,G Block,Bandra Kurla Complex, Bandra (East),Mumbai 400051,
Through its C&F 'Agent,
M/s Sree Rajarajeswari Medical Agencies, Plot No.9,Bik No. 37
Autonagar., Hyderabad-500 070
Rep.by, its Authorized Signatory
Mr.N.Ramesh Chander S/o.N.Ramaswa my, Aged 49 years Occ: Employee,
...Plaintiff

AND

Mr. Ramakrishna (Proprietor)
M/S.Rohini Medicals Ageneies.
Tadepallygudem, Main Road,
Tadepallygudem Madalarn,A.P.-534 1 02
...Defenclent

Please take notice that the Plaintiff has filed the above suit for recovery of money for Rs.29,843/- against you on the file of the Hon'ble Addl. Junior Civil Judge cum VII M.M Hayathnagar, that the said O.S.No.781 of 2021 is posted on **09-07-2024** at **10-30** A.M for your appearance either in person or of through an Advocate. If you fail to attend the Hon'ble Court on the said date and time matter will be decided in your absence.

(BY ORDER. OF THE COURT)

A.RAVINDER
ADVOCATE
DSNR,Hyderabad
Mob.No.9959360572,

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE HAYATNAGAR, RANGA REDDY DIST. AT :: HAYATHNAGAR

O.S .No. 780 OF 2021

BETWEEN:
Pfizer Ltd.
The Capital,1802/1901. Plot No.C-70,G Block,Bandra Kurla Complex, Bardra (East),Mumbai 400051,
Through its C&F 'Agent,
M/s Sree Rajarajeswari Medical Agencies, Plot No.9,Bik No. 37, Autonagar.,
Hyderabad -500 070
Rep.by, its Authorized Signatory
Mr.N. Ramesh Chander S/o.N.Ramaswa my, Aged 49 years Occ: Employee,
...Plaintiff

AND

Mr. Ramakrishna (Proprietor)
M/S.Rohini Medicals Ageneies.
Tadepallygudem, Main Road,
Tadepallygudem Madalarn,A.P.-534 1 02
...Defenclent

Please take notice that the Plaintiff has filed the above suit for recovery of money for Rs.1,39,062/- against you on the file of the Hon'ble Addl. Junior Civil Judge cum VII M.M Hayathnagar, that the said O.S.No.780 of 2021 is posted on **09-07-2024** at **10-30** A.M for your appearance either in person or of through an Advocate. If you fail to attend the Hon'ble Court on the said date and time matter will be decided in your absence.

(BY ORDER. OF THE COURT)

A.RAVINDER
ADVOCATE
DSNR,Hyderabad
Mob.No.9959360572,

చెరువులో వదిలిన తాగునీరు

తాగునీటి చెరువు పరిశీలన

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కాళ్ల

ఈనెల 18న ప్రజాశక్తి దినపత్రికలో పల్లె గొంతెండుతోంది అనే వార్త రావడంతో మంగళవారం అధికారులు వెంటనే స్పందించి ఏలూరుపాడు మంచి నీటి చెరువును పరిశీలించారు. వెంకయ్య వయ్యేరు పంట కాలువలో వస్తున్న స్వచ్ఛమైన నీటిని నింపే పనిలో అధికారులు నిమగ్నయ్యారు. ఇఒపిఆర్‌డి ఎంవి.భాస్కరరావు, గ్రామ కార్యదర్శి ఎస్.అరుణాదేవి, పంచాయతీ సిబ్బంది మంచి నీటి చెరువును పరిశీలించారు. పూర్తి స్థాయిలో మంచినీటి చెరువును నింపుతామని గ్రామ కార్యదర్శి అరుణ దేవి తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన ఏలూరు జిల్లా, ఏలూరు కె.కె.రాజు గ్రీన్ సిటీ, మిని బైపాస్ రోడ్డు, ఉమా నిలయం, బి-2 బ్లాకు, ప్లాటు నెం. 304రు **కొప్పరాజు కృష్ణరావు గారి కుమారుడు కొప్పరాజు గోపీకృష్ణ** అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటుకు, ఏలూరు జిల్లా, ఏలూరు నగరం, బ్లాక్ 3, టి.యస్. నెం. 1777 దాఖలా చు॥గ॥ 128ల స్థలమును గురువు సాంబశివరావు గారి నుండి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 15113/2023రుగా రిజిష్టీ చేయించుకున్న ఆసక్తి గల **లింకు దస్తావేజు నెం. 666/2011, 10665/2006** గల దస్తావేజులు ఏలూరు నగరం, వెంకటాపురం పంచాయితీ, నెహ్రూనగర్, బిట్-2, డోర్ నెం. 12-203/1 రు లోని మా క్లయింటు ఇంటిని ఖాళీ చేసే సమయంలో పోయినది. ఈ రోజు వరకు కనిపించలేదని, సదరు దస్తావేజు నెం. 666/2011, 10665/2006 ఎవ్వరికైనా దొరికిన యెడల తిరిగి నా క్లయింటు అడ్రసుకు గాని, నా యొక్క అడ్రసుకు గాని ఇవ్వగలరు.

కె.వి.పి.మాధవరావు
అడ్వకేట్ నోటరీ, ఏలూరు
సెల్: 9440111033

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప.గో.జిల్లా

M.V.O.P.No.41/2023

బిట్వీన్ :
ఏడిద భారతీ పద్మ అండ్ అదర్స్ ...పిటీషనర్
అండ్
ముద్దల మణికంఠ ...రెస్పాండెంట్స్
టు:
R1 : ముద్దల మణికంఠ, S/o.శ్రీనివాస్, నివాసం, R/o.30-39/2, ఉర్రింకల వారి వీధి, చెరువువాడ, పెనుగొండ విలేజ్ అండ్ మండలం, ప.గో.జిల్లా. ఓనర్ కమ్ రైడర్ of MOTOR CYCLE No.AP 39 GZ 1342.

మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం.41/2023లో పై తెలిపిన R1 ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తర్వు ప్రకారం మీరు ఆగస్టు నెల **16వ తేదీ 2024వ సం॥రం ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 16-08-2024

నిమ్మల వీరవెంకట సత్యనారాయణ
సెల్: 98482 13165
నిమ్మల నవీన్ - 89781 22722
అడ్వకేట్స్, భీమవరం.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప.గో.జిల్లా

M.V.O.P.No.36/2023

బిట్వీన్ :
మన్నె వెంకట సత్యనారాయణ ...పిటీషనర్
అండ్
మౌలి శ్రీను @శ్రీరామ్ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్
టు:
R1,R2 : మౌలి శ్రీను @శ్రీరామ్, S/o.వెంకటేశ్వరరావు, నివాసం, శ్రీరామపురం, D.N.R.కాలేజ్ రోడ్డు, భీమవరం టౌన్, ప.గో.జిల్లా. డ్రైవర్ ఆఫ్ మారుతీ సిఫ్ట్ కారు బేరింగ్ నెం. AP35K0936.
R2 : బొలిశెట్టి సురేష్, S/o.ఆదినారాయణ, నివాసం, R/o.3-191, పంచాయతీ ఆఫీస్ రోడ్, చిన అమిరం విలేజ్, భీమవరం మండలం, ప.గో.జిల్లా. ఓనర్ ఆఫ్ మారుతీ సిఫ్ట్ కారు బేరింగ్ నెం. AP35K0936.

మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం.36/2023లో పై తెలిపిన **R1, R2** ప్రతివాదులు అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తర్వు ప్రకారం మీరు ఆగస్టు నెల **16వ తేదీ 2024వ సం॥రం ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 16-08-2024

నిమ్మల వీరవెంకట సత్యనారాయణ
సెల్: 98482 13165
నిమ్మల నవీన్ - 89781 22722
అడ్వకేట్స్, భీమవరం.

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం Ist జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 220/2022 in O.S. 368/2022

Between:
శ్రీమతి మంతెన కనకరత్నం **-పిటీషనరు/వాది**
మరియు
శ్రీ కొమ్మిన దుర్గారావు మరికొందరు **-రెస్పాండెంటు/ప్రతివాది**

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావా గ్రంథములోని వాది అయిన శ్రీమతి మంతెన కనకరత్నం, W/o. వెంకటస్వామి, హిందూ, స్త్రీ, వయస్సు 60 సం॥లు, చేబ్రోలు, ఉంగుటూరు (మం), ప్రస్తుతం ఏలూరు జిల్లా అను వారు శ్రీ కొమ్మిన దుర్గారావు మరికొందరిపై ఇంజక్షను దావా దాఖలు చేయగా అందులోని 6వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన శ్రీమతి కొమ్మిన లక్ష్మి, W/o. late శ్రీనివాస్, స్త్రీ, వయస్సు 40 సం॥లు, చేబ్రోలు, ఉంగుటూరు (మం) అనువారు శ్రీ కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుటకు ప్రయత్నించుచున్నందున వారికి పేపరు పబ్లికేషను ద్వారా సమన్లు అమలు జరిపించుటకు శ్రీ కోర్టు వారు అనుమతి ఇచ్చినందున సదరు దావా గ్రంథము **ది. 22-07-2024 సం॥ తేదీన** వాయిదా ఉన్నందున మీరు (వారు) పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున పై నెంబరు దావా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(పై కోర్టు వారి ఉత్తర్వులతో)

కొండేపాటి వెంకటేశ్వరరావు
నోటరీ & అడ్వకేట్
తాడేపల్లిగూడెం, సెల్: 9848355344